# గుండె చిటువ్వ

కథ

గరిహాట్ మార్కెట్‌లో పేవు మెంట్ మీద పాతపుస్తకాలు అమ్మకానికి పెట్టివుంటే ఇంగ్లీషు పుస్తకాల టైటిల్స్ చూస్తున్నాను.

''శశీ!'' అన్న పిలుపు- ఆ పేరుతో నన్ను పిలిచేది ఈ ప్రపంచంలో ఒక్కరే- వినబడింది.

చటుక్కున అటువైపు ముఖం తిప్పాను. ఉద్వేగంతో నా కళ్ళు విప్పారినాయి. నా ఊహ నిజమయింది- అక్కడ రంజని! నా దగ్గరకు వచ్చి ఆప్యాయంగా నా చేయి పట్టుకొని ''ఎప్పుడొచ్చావ్?'' అన్నది.

''మీరు కలకత్తాలో వుంటున్నారా?'' ఆమెనే ఆప్యాయంగా చూస్తూ అన్నాను.

''అవును!''

''కార్డు ముక్కయినా రాసి పడేయవచ్చు గదా!''

''వచ్చు- కానీ పడలేదు!'' అన్నది నవ్వి.

సన్నటి రంజని కాస్త లావెక్కింది. బుగ్గలు ఊరినయి. ఒత్తయిన జుట్టును చుట్టగా చుట్టుకొని జారిపోకుండా క్లిప్ పెట్టుకున్నది. చెవులకు వ్రేలాడుతున్న లోలాకులు, నుదుట సిందూరం, పెదాలకు పలచగా గులాబి రంగు..చేతిలో గొడుగు-హైదరాబాద్ అమ్మాయిలా లేదు-అచ్చం బెంగాలీ భామలాగానే వున్నది!

''నువ్వొచ్చి ఎన్నాళ్ళయింది వచ్చి?''

''వారం..మా కంపెనీ పనిమీద. ఇంకా మూడు వారాలదాకా ఇక్కడే వుండవచ్చు. నువ్వెక్కడ? మీ ఇల్లెక్కడ? మీ శ్రీవారెక్కడ?'' నా ఆనందంలో ఆమెను ప్రశ్నలతో ఉక్కిరిబిక్కిరి చేయసాగాను.

''నేనిక్కడే..మా ఇల్లు తాలిగంజ్..మా శ్రీవారు నా దగ్గర లేరు!''

''అవునమ్మా! పక్కన లేరు కాబట్టే ఎక్కడ అని అడిగింది!''

''నేను అదే చెబుతున్నాను. నా దగ్గర లేరు అని!''

''ఇటెందుకు వచ్చావు మరి!''

''రామకృష్ణమిషన్ ధ్యానమందిరానికి!''

ఇద్దరం అటూ యిటూ పేవుమెంటు మీద వున్న కొట్ల మధ్యగా ఎదురొస్తున్న మనుష్యుల్ని తప్పుకుంటూ నడుస్తున్నాం.

రోడ్డు మీదంతా కార్లు, ఫ్లై ఓవర్ మీద కార్లు, హైదరాబాద్‌లో ఆటోల్లా ఇక్కడ కార్లు..పచ్చ రంగులో అతి రయంగా పరిగెడుతూ...

సిగ్నల్ దగ్గర ఆగి ట్రాం రాగానే ఎక్కాం.

''నీ హోటల్ ఎక్కడ?''

''కంపెనీ గెస్ట్ హౌస్..పార్క్ స్ట్రీట్‌లో!''

''ఈ ట్రాం అటు వెళ్ళదు!''

''నేను మీ ఇంటికి వస్తున్నాను!'' అన్నాను కాస్త మనసు చివుక్కుమనగా.



పి.ఎస్.నారాయణ

''థాంక్యూ శశాంకా!'' అన్నది నవ్వి. పెదాలు సాగదీసి ''ఈ రాత్రి నాకు నిద్ర లేదన్నమాట!''

''నేను గంటకు మించి వుండను. నా భోజనం గెస్ట్ హౌస్‌లోనే!''

''నువ్వు తిందామనుకున్నా నేను వంట చేసే అవకాశం లేదులే. కానీ నువ్వు వెళ్ళిం తరువాత గూడా నేను నిద్రపోనని!''

''రాజారాం నిద్ర పోనీయడా?''

''ఆయన నా దగ్గర లేదు అని చెప్పాను. ఎన్నిసార్లు చెప్పాలి!'' అరిచినట్లుగా అన్నది రంజని.

మా మాటలు ఎవరికీ అర్థంగాకపోయినా ఆ ట్రాంలో వున్న కొద్దిమందీ ఆమె అరుపులకు మా వైపు తిరిగారు. ఆమె కంఠం పెంచి అన్నమాటలో ఉన్న నిజం నన్ను ఉక్కిరిబిక్కిరి చేసింది.

తాలిగంజ్‌లో ట్రాం దిగాం. గేటు బయటకు వస్తూనే రిక్షాను ఆపింది. ''ఎక్కు!'' అన్నది నా వంక తిరిగి. ట్రాంలో కోపంగా అరిచిన తరువాత నోరు తెరిచింది మొట్టమొదటిసారిగా అప్పుడే.

నేను ఎక్కిం తరువాత రంజని ఎక్కి నా పక్కగా కూర్చున్నది. ఎత్తుగా వున్న రిక్షా, ముందుకు పడతానేమో అనే దాని కంటే- రంజనిని ఆనుకు కూర్చోవటానికి ఇబ్బంది పడుతున్నాను. టాపు బద్దలు గట్టిగా పట్టుకున్నాను. 'బంయ్ బంయ్' మంటూ హారన్ మ్రోగిస్తూ ముందుకు జన సందోహంలోకి దూసుకుపోతోంది అది- నేను అనుకున్నది అనుకున్నట్లుగా జరిగివున్నట్లయితే ఎంత స్వేచ్ఛగా ఇప్పుడు ఆమెతో తిరుగుతుండే వాడినో!

నల్లటి కప్పేసిన ఇళ్ళు..ఇరుకు సందులు. కాస్త ఎడం కనబడితే మనుష్యుల మీదకే ఎక్కించేస్తున్నట్లుగా దూసుకుపోతున్న ఆటోలు.

పక్క పేవుమెంటు మీద పెద్ద క్యూ.

''అది దేనికి..బస్సుకేనా?''

''కాదు...ఇక్కడ అన్నీ సర్వీసు ఆటోలు..క్యూలో ఎక్కాలి!''

నిజమే..మేం ఎక్కిన రిక్షా కాస్త ముందు వెళ్ళిం తరువాత చూశాను. వరుసగా ఆటలోలల్లో ఎక్కేస్తున్నారు అక్కడ క్యూలో నిలుచున్న వాళ్ళు. డ్రైవరుకు అటూ యిటూ గూడా ఆడవాళ్ళూ నిస్సంకోచంగా కూర్చుంటున్నారు.

ఆమె ఏదో ఆలోచిస్తున్నట్లుగా కళ్ళు మూసుకున్నది.

భర్తను గురించిన ఆలోచన ఏమో!

పది నిముషాలల్లోనే రిక్షా ఆపించి దిగింది. సన్నటి సందులోకి నడుస్తున్నాం ఇద్దరం. దోమలు. మురుగు కంపు. రిక్షాలు గూడా నడవని సన్నని సందు. వెలుగుతున్న వీధి దీపాలు..అక్కడక్కడా బోరు పంపులు.

ఓ ఇంటి ముందు ఆగి గ్రిల్లుకున్న తాళం తీసింది. లోపలకు వెళ్ళగానే మళ్ళీ తాళం వేసింది.

''నువ్వెళ్ళమన్న దాకా నేను వెళ్ళనులే..తాళం వేయబోకు!''

''నీకోసరం కాదు. ఇక్కడ చాలా జాగ్రత్తగా వుండాలి. తెలియని మనిషి వస్తే బయిట నిలబెట్టి మాట్లాడి పంపేయటమే!'' అంటూ తాళం చెవిని గోడకున్న మేకుకి తగిలిస్తూ ''మంచి నీళ్ళు కావాలా?'' అని అడిగింది.

''కాఫీ ఇవ్వలేవా?''

''నువ్వు అడిగావు కాబట్టి చాయ్ కలుపుతాను!''

ముందు గదిలో సోఫాలో కూర్చున్నాను.



''నీ ఆత్మీయ మిత్రుడు రాం కలకత్తాలోనే మరో చిన్నిల్లు పెట్టాడు!'' అన్నది వ్యానిటీని డ్రస్సింగ్ టేబుల్ మీద పడేసి నా ఎదురుగా నవ్వుతూ కూర్చుంటూ.

''అదేంటి?'' నేను ఉలిక్కిపడ్డట్లుగా ఆమె వంక చూచాను. రాం అంటే రాజారాం. ఆమె భర్త. అతడు రంజని దగ్గర వుండకపోవటానికి కారణం అదన్నమాట!

నాలుగు సంవత్సరాల క్రితం ఓ రాత్రి పదకొండు గంటలప్పుడు హైదరాబాద్‌లో వున్న నా రూంకు వచ్చింది రంజని హడావుడిగా. నేనూ, రంజనీ, రాజారాం స్నేహితులం.

నాకు రంజని అంటే ఎంతో ఆత్మీయత. ఆమె అందం, ఆమె మాట తీరు, నా మనసు ఎప్పుడూ ఆమెను నాదాన్ని చేసుకోవాలనే కోరికతో తపించిపోతూ వుండేది.

''చెప్పు'' అన్నాను ఆత్రంగా. అంత రాత్రిపూట ఆమె అలా రావటం నన్ను విస్మయుణ్ణి చేసింది.

''రెండు రోజుల్లోగా నా పెళ్ళి జరిగిపోవాలి..ఎక్కడ, ఎలా ఏర్పాటు చేస్తావో నీ ఇష్టం!''

నేను నోరెళ్ళబెట్టాను. అలా అంటే ఎలా కుదురుతుంది. నేను ఇంటికి వెళ్ళాలి. పెద్దవాళ్ళకు చెప్పాలి..వాళ్ల అంగీకారం పొందాలి. కంగారు పడ్డాను.

''అంత అర్జంటా?''

''అర్జంటా అంటే- అర్జంటే..నా కొంపలో ఎలా వున్నా రాజారాం కొంప మునిగేలా వున్నది. అతడికి వేరే అమ్మాయితో వివాహం నిశ్చయం చేయబోతున్నారుట వాళ్ళ వాళ్ళు!''

ఆమె మాటలకు నేను ఉక్కిరిబిక్కిరి అయ్యాను. మొఖం తెల్లగా పాలిపోయింది.

''నిజమా?'' అన్నాను బేలగా.

## సులువు కాదు

**సెక్సీ సీన్స్‌లో నటించడం ఆమెకి స్క్రీన్‌తో పెట్టిన విద్య. ఇంతకీ ఆమె ఎవరో ఊహించండి. ఇంకెవరు లారాదత్తాయే అంటారా? కరెక్ట్. అనిల్‌కపూర్‌కి భార్యగా (సినిమాలోనే లెండి) నో ఎంట్రీలో నటిస్తున్న ఈ భామ మంచి హాట్ సన్నివేశాల్లో నటించి అందర్నీ ఆకట్టుకునే పనిలో ఉంది. ఇమేజ్‌ని నుంచి బయటపడడం అంత సులభం కాదని చెప్పే లారాదత్తా ఈ సన్నివేశాల్ని రక్తికట్టించేందుకు చాలా కష్టపడుతున్నట్టుంది. బెస్టాఫ్ లక్ హాట్ బేబీ!**

''అవును శశీ! నువ్వు తప్పా నాకీ సహాయం ఎవ్వరూ చేయలేరు!''

నేనేం మాట్లాడాలి? ఎలా మాట్లాడాలి..రాజారాంను కాదు నన్ను చేసుకోమని ఎలా అడగను! ఆలోచించుకోవడానికి గూడా అవకాశం దొరకని స్థితి!

''పెద్దవాళ్ళు ఒప్పుకున్నారా?'' అడిగాను.

''వాళ్ళు ఒప్పుకున్నా ఒప్పుకోకపోయినా ఈ పెళ్ళి జరిగి తీరాలి. నేను అతడి వలన తల్లిని కాబోతున్నాను!''

★ ★ ★

వంట యింట్లో టీ కలుపుతున్న రంజనినే చూస్తూ నిలబడ్డాను.

ఆమెలో ఏ భావమూ కనబడటం లేదు.

భర్త మరో స్త్రీతో వేరే కాపురం పెట్టినందుకు దిగులుపడుతున్నదా..అంటే అదీ నాకు అర్థంకాని అయోమయపు ప్రశ్నే అవుతున్నది. పైకి కనబడకపోయినా లోపల వుండదా బాధ! ఏవో మరి..

''పెళ్ళవగానే మీరు బొంబాయి గదా వెళ్ళింది రాంకు అక్కడ ఉద్యోగం రావటంతో!''

''ఈరోజుల్లో పెళ్ళాలే మారిపోతున్నారు అతి తేలిగ్గా. వెధవది ఊళ్ళు, ఉద్యోగాలు మారటం ఒక లెక్కా!'' నాకో కప్పు టీ ఇచ్చి నా ఎదురుగా కూర్చుంటూ అన్నది అతి తేలిగ్గా.

''ఇప్పుడెక్కడున్నాడు వాడు?''

''కలకత్తాలోనే..బాలిగంజ్‌లో! దొరికిన చోటల్లా అప్పు చేసి ఆ మహాతల్లికి ఓ ఇల్లు కూడా కొన్నాడు.''

''నేను వెళ్ళి మాట్లాడేదా?''

''ఏవనీ?''

రాజారాం నాకు కాస్త దూరమైనా బంధువే..మా వేలు విడిచిన మేనమామకు మనుమడు. చుట్టరికం కంటే-మాకూ వాళ్ళకూ రాకపోకలు బాగుండటం, మేమిద్దరం ఒకే వయసు వాళ్ళమవ్వటం-మమ్మల్ని దగ్గర చేసాయి.వాడికి వాళ్ళ తాత పోలిక వచ్చిందన్నమాట- అదే అన్నాను రంజనితో!

''ఆయనా ఈయనంత గ్రంధసాంగుడేనా?'' రంజని నోటికి చేయి అడ్డుపెట్టుకొని కొంటెగా నవ్వింది.

''అవునూ- నీకు పిల్లా, పిల్లవాడా?'' అడిగాను ఆత్రంగా.

నా ప్రశ్నకు రంజని మొఖం తెల్లగా పాలిపోయింది.

''చెప్పు. నీ పెళ్ళయిన నెల తిరక్కుండానే మీరు బొంబాయి వెళ్ళిపోయారు. తరువాత నిన్ను కలవటం ఇదే!''

ఒక విధంగా దానికి కారణం ఆమెను పొందాలనుకున్న నేను ఆమె రాజారాం ద్వారా తల్లి కాబోతున్నదని తెలుసుకున్నప్పుడు పొందిన షాక్ నుంచి కోలుకోవటానికి చాలా కాలం పట్టింది. తరువాతయినా కోలుకోగలిగాను అంటే వాళ్ళను మర్చిపోగలిగాను కాబట్టే!

రంజని లేచి నిలబడింది. మొఖం వెనక్కు తిప్పుకొని ''నా జీవితం ఇలా అవుతుందని భగవంతుడు రాసి పెట్టినప్పుడు మనం చేయగలిగిందేవున్నది శశీ..ఆనాడు నేను నీతో అబద్ధమాడాను!'' ఆమె వంట యింట్లోకి వెళ్ళిపోయింది నా ముందు నిలుచోవటం ఇష్టంలేనట్లుగా.

''ఎందుకని?''

ఆమె ఒక్క క్షణమాగి నోరు తెరిచింది తలవంచుకునే. ''నాకు తెలుసు- నేను నీకు భార్యనవ్వాలని. నువ్వు మనసులోనే కోరుకుంటున్నావని. కానీ నేను రాజారాం ప్రభావంలో అప్పటికే గొంతు వరకూ కూరుకుపోయాను. నీకు నా మీద ప్రేమ నశించాలి అంటే అలా అబద్ధమాడటమే ఉత్తమ మార్గమనిపించింది. మేం శారీరకంగా ఒకటయిన మాట వాస్తవమే గాని నేను గర్భవతిని మాత్రం కాలేదు!''

నేను విసురుగా వంట యింట్లోనుంచి ముందు గదిలోకి వచ్చాను.

నాతో అబద్ధమాడిందని తెలిసినా నాకు ఎందుకనో రంజని అంటే కోపం రావటం లేదు. జాలి వేస్తున్నది.

''ఇప్పుడేం చేద్దామని!''

''ప్రేమ వివాహాలు గూడా ఎందుకు విఫలమవుతున్నాయి? అనే విషయం మీద రీసెర్చ్ చేద్దామని. మా నాన్న బ్రతికున్నంతకాలం నన్ను డాక్టరును చేయాలనుకునేవాడు. అలా అయినా ఏదో ఒక యూనివర్శిటీ డాక్టరేటు ఇవ్వకపోతుందా అని!'' పకపకా నవ్వింది.

అది నవ్వు కాదు..అగ్ని పర్వతం బద్దలవుతున్నప్పుడు వెలువడే లావా!

★ ★ ★

గెస్ట్‌హౌస్‌కు వెళుతూనే రాజారాం సెల్‌కు ఫోను చేశాను.

''నేను శశాంకను!''

''మైగాడ్..ఎన్నాళ్ళకెన్నాళ్ళకు. ఎక్కడనుంచి..కలకత్తానుంచేనా?''

''అవును!''

''నువ్వెక్కడున్నావు ఇప్పుడు..నేను వస్తాను!''

''మీ ఇంటికి దారి చెప్పు నేనే వస్తాను. రేపు సాయంత్రం!''

''రేపు సాయంత్రం దాకా కాదు. ఇప్పుడే నేను బయల్దేరుతున్నాను. అయినా నువ్వెక్కడో వుండటమేమిటి..నా దగ్గరే వుందువుగాని!'' అన్నాడు ఉత్సాహంగా రాజారాం. ''నేనో సమస్యలో ఇరుక్కొని ఇబ్బంది పడుతున్నాను. దేవుడిలా వచ్చావు నువ్వు..నేను వదలను!''

''నీకే సమస్యా లేకపోతే నా అవసరం లేదన్నమాటే

## ఆశలు

**ఆశ మనిషిని ముందుకి నడిపిస్తుంది. జయం హీరోయిన్ సదా ఇప్పుడు తన కొత్త చిత్రంపైనే ఆశలన్నీ పెట్టుకుంది. ఇవివి తనయుడు ఆర్యన్‌తో కలిసి ఆమె నటిస్తున్న లీలామహల్ సెంటర్ చిత్రం గురించే ఇప్పుడంతా చర్చించుకుంటున్నారు. ఇప్పటివరకూ చెప్పుకోదగిన హిట్‌లు లేని ఆర్యన్‌కి సదా తోడై మంచి విజయం సొంతమవుతుందని అంతా భావిస్తున్నారు. 'సదాతో కలిసి నటిస్తున్న ఈ చిత్రంపైనే నా ఆశలన్నీ' అని చెబుతున్నాడు ఆర్యన్. ఈ లీలామహల్ సెంటర్ ఆర్యన్‌కి కలిసొస్తుందో లేదో చూడాల్సిందే.**



గదా!'' కవ్విస్తున్నట్లుగా అన్నాను.

''చుప్..ప్యాంటు వేసుకున్నాను. షర్టు వేసుకుంటున్నాను. ఇక ఆలస్యం భరించలేనురా బాబూ!''

నేను నవ్వాను. ''ఓకే'' అంటూ నా కంపెనీ గెస్టు హౌస్ వివరాలు చెప్పి, ''నీ డిన్నరయిందా..లేకపోతే ఆర్డరిస్తాను!'' వాడు నాకు సమాధానం చెప్పకుండానే సెల్ ఆఫ్ చేశాడు.

వాడి ఆదుర్దా, రంజని నిర్లిప్తత నన్ను ఉక్కిరిబిక్కిరి చేస్తున్నాయి.

నేను రాజారాం చిరునామా, ఫోను నెంబరు అడిగినప్పుడు, ''నా విషయంలో రాయబారం వెళ్దామనా?'' అన్నది కాస్త ఎగతాళిగా.

''రంజని సుఖంగా వుండాలని కోరుకోవటంలో తప్పు లేదు గదా!''

''అది చాలా శక్తివంతమైన సూదంటురాయి అని నేను పెళ్ళింతరువాత గాని తెలుసుకోలేకపోయాను. ఎలాంటి ఇనుప ముక్కనైనా ఇట్టే ఆకర్షించేస్తుంది. ఇంతకీ నీ సంగతి చెప్పనే లేదు. నీ వివాహం...పిల్లలు?''

''నేను పెళ్ళి చేసుకోలేదు!''

''అదేం?''

''మీ పెళ్ళయింతరువాత నేను కోలుకోవడానికి ఓ సంవత్సరం పట్టింది. తరువాత సంవత్సరం నాన్న పోయాడు. తరువాత అమ్మ...అక్క దగ్గరకు వెళ్ళినప్పుడల్లా పెళ్ళి చేసుకోమనే పోరు పెడుతున్నది కాని..ఏ అమ్మాయిని చూసినా నీలా కనబడటం లేదు!'' అన్నాను.

''పెళ్ళయి నేను- పెళ్ళి గాక నువ్వు ఇద్దరం సన్యాసులమేనన్నమాట!'' అన్నది ఎటో చూస్తూ. ''అయితే నాలాగా ఒక పని చేయి..ఒంటిపూట భోజనంతో సరి పుచ్చుకో..శరీరం కోరికల్ని జయిస్తుంది!''

''నిజమా! నువ్వు రెండో పూట నిరాహారంగా వుండిపోతున్నావా?''

''అవును. నీ రాం నన్ను వదిలిన క్షణం నుంచీ, రాత్రిళ్ళు ఓ గ్లాసు మజ్జిగ త్రాగి పడుకుంటున్నాను'' అన్నది పకపకా నవ్వుతూ.

''రాజారాం ఎన్నాళ్ళయింది నిన్ను వదిలి వెళ్ళి?''

''రోజు విడిచి రోజు రావటం మొదలు పెట్టి ఆరు నెలలు. అసలు రావటమే మానేసి మూడు నెలలు!''

''ఇన్ని రోజులబట్టీ నువ్వు వంటరిగా ఎలా వుండగలుగుతున్నావ్!''

''నా యింటి చుట్టూ మనుష్యులే వున్నారు కాబట్టి!''

సరిగ్గా నలభై నిముషాలకు నా గది తలుపు మీద చప్పుడయింది. నాకు తెలుసు వచ్చింది రాజారాం. ఒక్క క్షణం సుమిత్రను కూడా తీసుకు వచ్చాడేమోనని కంగారు పడ్డాను తలుపు తీస్తూ. వాడు ఒక్కడే వచ్చాడు. వాడి బాధ వాడిది. నా బాధ నాది.

లోపలకు వస్తూనే నన్ను కౌగిలించుకున్నంత పని చేశాడు.

''నీకు రంజనే గదా నా ఫోను నెంబరిచ్చింది!''

''కాదని ఎందుకనుకోవాలి!''

ఇద్దరం ఎదురెదురుగ్గా బెడ్ మీద కూర్చున్నాం.

''హమ్మయ్య! నా బరువు తీరింది. రంజని నీకు అంతా చెప్పి వుండాలి. అది అర్థం చేసుకోలేకపోతున్న దల్లా ఒక్కటే- సుమిత్ర ఎంత మంచి పిల్లో!''

నాకు నవ్వాలో ఏడవాలో అర్థం కాలేదు.

''సుమిత్ర ఎవరు?'' అడిగాను తెలిసినా.

''రంజని చెప్పలేదా?''

''సుమిత్ర గురించి చెప్పలేదు''

తడబడ్డాడు వాడు. నసుగుతున్నట్లుగా ''కథంతా చెప్పాలన్నమాట. అవునూ..రంజని ఎక్కడ కలిసింది నీకు?''

''గరిహాట్ మార్కెట్‌లో..సాయింత్రం ఆరు గంటలప్పుడు''

''అంటే రామకృష్ణ మిషన్ నుంచి వస్తున్నదన్న మాట. నా గురించి ఏం చెప్పింది మరి?''

''నువ్వేదో చిన్నిల్లు పెట్టావట గదా!''

''అదే..అదే..ఆ చిన్నింటి రాణే...సుమిత్ర!''

''అలాగా'' అన్నాను గుండెలు మండుతున్నా నవ్వుతూ.

''ఎవరినో తెచ్చావు అన్నదిగాని..పేరు చెప్పలేదులే!''

''సుమిత్ర ఎంత మంచిదో తెలిస్తే నువ్వు అది ఎవతో అని తీసి పారేయవ్. నీ ఫోను రాగానే అన్నయ్య గారిని నేను చూడవద్దా అంటూ అదీ ఇప్పుడు బయిల్దేరింది. ఇంత రాత్రి పూట ఎందుకులే అని నేనే ఆపాను. నిన్ను నీ పెట్టెతోసహా అక్కడకు తీసుకు వచ్చేయమని మరీ మరీ చెప్పింది!''

నేను లేచి రూం బాయ్ కోసం బెల్ నొక్కాను.

''నువ్వు భోజనం చేశావా లేదా?'' అడిగాను.

''భోజనమయింది. ఇక పడుకుందాం అనుకుంటుండగా నీ ఫోను వచ్చింది''

నేను డిన్నరుకు ఆర్డరిచ్చి తాపీగా కూర్చున్నాను.

''ఇప్పుడు చెప్పు..ఏమిటి నీ సమస్య?''

వాడు ఏం మాట్లాడాలో అర్థంకాని వాడిలా కొద్ది క్షణాలు మౌనంగా వుండిపోయాడు.

''అయినా నువ్వు చేసింది మంచి పనేనా?'' నేనే మాట అందించాను. వాడు ఎలా మొదలు పెట్టాలో తెలియక తికమక పడుతుంటే.

పైకి పాకేటందుకు తాడు దొరకాలే గాని ఇక ఆగుతాడా-నామాట వింటూనే ఝుంయ్‌మని నోరు తెరిచేశాడు. ''మన చరిత్ర చూడు..మన పురాణాలు చూడు..గొప్ప గొప్ప వాళ్ళందరికీ యిద్దరూ, ముగ్గురూ పెళ్ళాలున్నా ఏ ఇబ్బందీ లేకుండా పోయింది. ఎవ్వరూ తప్పు పట్టిన దాఖలాలు కూడా లేవు. కానీ రెండో దానికే రంజని నా విషయంలో నానా యాగీ చేసేస్తోంది!'' అన్నాడు వాడు మొఖమంతా ఎర్రబరుచుకొని.

''నువ్వన్నది నిజమే. కానీ వాళ్ళంతా ముందు గొప్పవాళ్ళయి తరువాత పెళ్ళాల సంఖ్యను పెంచుకున్నారు. నువ్వు ముందు వాళ్ళను పెంచేసి తరువాత గొప్పవాడివైపోదామనుకుంటున్నావు. అదే తేడా!''

వాడు నా వ్యంగ్యాన్ని వినిపించుకున్నట్లు లేదు. విన్నా అర్థం కానట్లు మొఖం పెట్టాడేమో తెలియదు.

''నేను చిలక్కు చెప్పినట్లు చెప్పాను. సుమిత్ర మంచి పిల్లని..మనిద్దరం ఉద్యోగం చేస్తున్నాం. ఎక్కడ ఇబ్బంది పడతామోననే గదా పెళ్ళయి నాలుగేళ్ళయినా నువ్వు తల్లివిగాకుండా నానా తిప్పలు పడుతున్నది. సుమిత్ర ఇంట్లో వుంటే ఆ ఇబ్బంది వుండదు. దానికి ఉద్యోగం అక్కర్లేదు. మనకు, మనకు పుట్టబోయే వాళ్ళకు సేవ చేయటమే దాని ఉద్యోగం అవుతుంది. దాన్ని ఆయాగా చూసినా బాధపడదు. నువ్వు పట్టమహిషిగా వెలిగిపోవచ్చు. అసలు అది నాలుగు రోజులు మనతో కలిసి వున్నదీ అంటే నువ్వే చెల్లాయ్ చెల్లాయ్ అంటూ దాని కొంగు పట్టుకు తిరుగుతావు అని కూడా చెప్పాను!''

''ఆ అమ్మాయి ఇంకా చీరలే కడుతున్నదా?''


''ఏం?'' అన్నాడు వింతగా నా వంక చూస్తూ.

''ఆహా..ఏం లేదు. ఈమధ్య ఆడపిల్లలు చీర ఎలా కట్టుకోవాలో తెలియనంతగా. మరిచిపోయారులే..ఇంకా కొంగెక్కడ వుంటుందా అని?''

వాడు పకపకా నవ్వాడు. వాడిని తిట్టినా ఇప్పుడు వాడు నవ్వేటట్లే వున్నాడు. ఎందుకంటే నేను ఏం మాట్లాడినా తల ఊపవలసిన అవసరం వాడిది!

''నువ్వు చెప్పింది బాగానే వున్నది. మరి రంజనేమన్నది?'' వాడి అంతరంగం పూర్తిగా తెలుసుకోవాలీ అంటే వాడిని పూర్తిగా ఎగదోయక తప్పదు.

''చదువుకున్నదన్నమాటే గాని అదో పిచ్చి ముద్దు. పరమ మొండి. జీవితాన్ని ఎంజాయ్ చేయటం తెలియదు. నేను అప్పటికీ చెరో రోజు కేటాయించాను. ఎందుకే ఈ బాధంతా ఒక కప్పు క్రింద వుంటే నేను



అటూ యిటూ తిరక్కుండా రోజుకో బెడ్ రూం మారుతుంటే సరిపోతుంది గదా..ముగ్గురం గడిపేయవచ్చు. అన్నాను. వింటేనా..దానికి తెలియదు. మరొకళ్ళు చెబితే అర్థం కాదు'' అన్నాడు మొఖానికి గంటు పెట్టుకుంటూ.

అసలు ఇద్దరూ పెళ్ళాలే అనుకుంటున్నప్పుడు రెండు బెడ్‌రూంలు అవసరమా అనిపించింది నాకు. అదే అడుగుదామా అని నోటిదాకా వచ్చింది గాని ఎగతాళి చేస్తున్నానని తైతక్కలాడుతాడేమోనని నన్ను నేను నిగ్రహించుకున్నాను.

అప్పటికీ అన్నాను. ''చూసేవాళ్ళు ఏమంటారు. మనం ఒక నిబద్ధతతో కూడిన సంఘంలో వున్నాం. సభ్యసమాజాన్ని కూడా పట్టించుకోవాలి గదా..సంస్కృతిని భ్రష్టు పట్టించటం భావ్యమా?''

''అంటే దొంగచాటుగా ఆ నిబంధనలన్నిటినీ తుంగలోతొక్కి ఏంచేసినా సంఘం, సమాజం, సంస్కృతీ-అన్నీ మెచ్చుకుంటాయంటావా? నాకు మనసులో ఒకటి పెట్టుకొని చేతల్లో మరొకటి చూపటం అంటే పరమ అసహ్యం!'' అన్నాడు వాడు నిక్కచ్చిగా.

''పదిమంది మెచ్చేదే మన సంస్కృతి. అంతేగాని వేరే నిబంధనలేవి వుండవు వాటికి!''

''కోన్‌కిస్కాగాళ్ళ కోసం మన ఆనందాన్ని చంపుకోవాలా..నేను నా ఇంట్లో తలుపులు వేసుకొని చేసే ఏ పనైనా మంచిదే. అసలు ఎవడికైనా నేనెందుకు భయపడాలి. ఇతరులకు ఇబ్బంది కలిగించకుండా మనం ఏం చేసినా లోకసమ్మతమే!'' వాడి కంఠం పెంచాడు. ''సభ్యసమాజానికి తలవంచి వున్నట్లే!''

వాడి వాదనకు నాకు నీరసమొచ్చింది.

''మనం పుట్టింది ఎందుకు ఎంజాయ్ చేయటానికి. మనం సంపాదిస్తున్నదెందుకు..ఎంజాయ్ చేయటానికి, మనం బ్రతుకుతున్నది ఎందుకు...ఎంజాయ్ చేయటానికి!''

నేను భోజనం చేయటం పూర్తి చేసి వాష్‌బేసిన్ దగ్గర చేయి కడుక్కు వచ్చి చేతుల్ని టవల్‌తో తుడుచుకుంటూ వాడినే చూస్తున్నాను.

వాడిని కన్విన్స్ చేయటం నా తరం కాదు.

''నువ్వు ఎలా చేస్తావో నాకు తెలియదు. నువ్వు ఎట్లాగైనా సరే రంజనికి నచ్చజెప్పి నా దగ్గరకు పంపాలి. నువ్వు ఇంకో మూడు వారాలు ఇక్కడే వుంటానంటున్నావు కదా..ఈ సాయం నాకు చేయి..ఆ మట్టి బుర్రకు జ్ఞానోదయం కలిగించు. అది చెప్పే వాళ్ళు చెబితే బాగానే వింటుంది. నీ మాట దానికి వేదవాక్కు!''

వాడు వెళ్ళిపోయినా నాకు చిరాకు తగ్గలేదు. పోతూ కూడా చెప్పాడు ఇక్కడ వున్న నాలుగు రోజులూ నేను వాళ్ళింట్లోనే వుండాలని. అందుకు అంగీకరిస్తే నాకు పిచ్చెక్కటం ఖాయం!

టైం చూసాను. పన్నెండు గంటలయింది. నేను రంజనికి ఈ విషయంలో ఎలాంటి సహాయమూ చేయలేకపోవచ్చు.

★ ★ ★

తరువాత రెండురోజుల దాకా నాకు ఆఫీసు పనుల వత్తిడిలో రంజనిని కలిసేటందుకు అవకాశం చిక్కలేదు. రంజని ఇంట్లో ఫోను లేదు. ఆఫీసుకు చేసి ఆ విషయాలు మాట్లాడటం నాకిష్టం లేదు.

మూడో రోజు సాయంత్రం ఏడు గంటలప్పుడు టాలిగంజ్‌లో ట్రాం దిగి వాళ్ళింటికి నడుచుకుంటూ వెళ్ళాను. ఇంట్లో లైటు వెలుగుతుండటంతో ఆమె ఇంట్లోనే వున్నదని అర్థమయింది. గ్రిల్లు పక్కగా వున్న కాలింగ్ బెల్లు నొక్కాను.తలుపు తాళం తీస్తూ చూసి మొఖం చాటంత చేసుకున్నది.

''రామకృష్ణ మిషన్ ధ్యాన మందిరంలో కూర్చున్నప్పుడు లభించిన ప్రశాంతత మరెక్కడా కలగటం లేదు. రామకృష్ణులు నా యందు దయతలిచారల్లే వున్నది మా ఎమ్డీ నిన్న నన్ను పిలిచి నాకో మంచి వార్త చెప్పారు'' అన్నది లోపలకు వెళ్ళి కూర్చొని మంచినీళ్ళు త్రాగిం తరువాత.

''ఏవన్నారు?''

''ఆయనకు నేనంటే ఎంతో అభిమానం. ఆప్యాయంగా చూస్తారు. నేను చేసే పని తరచు ఆయన్ను కలుస్తుండేలా చేస్తుంది. నా విషయంలో ఎవరో ఆయనకు చెప్పినట్లున్నారు. చాలా జాలిపడి..నన్ను వెంటనే కంపెనీ క్వార్టర్స్‌కు మారిపొమ్మన్నారు. వంటరిగా ఇక్కడ వుండొద్దన్నారు. ఆపైన మా దగ్గర చాలా మంది లేడీ ఎంప్లాయీస్ వున్నారులే. వాళ్ళు ఎన్నాళ్ళబట్టో అడుగుతున్నారు. తమ పిల్లల కోసరం క్రెచ్ ఒకటి ఏర్పాటు చేయమని..అది టౌన్‌షిప్‌లోనే ఎరేంజ్ చేసి దానికి నన్ను ఇన్‌ఛార్జి చేస్తామన్నారు. ఇద్దరు ఆయాలు. ఒక పని వాడు..పిల్లలతో నువ్వు సర్వం మరిచిపోగలుగుతావ్ అంటూ ఎంతో ధైర్యం చెప్పారు'' అన్నది రంజని.

ఆయన సలహా నాకు తృప్తిగానే వున్నది.

రంజని చాయ్ కలుపుకు వచ్చింది. ''మీ మిత్రుడు-అదే నా మొండి మొగుడు ఏమంటున్నాడు..కలసి మాట్లాడావా?''

కొత్తగా ఆ విషయంలో నేను ఆమెకు చెప్పాల్సిందేమీ లేదనిపించింది.

''నేను ఫోను చేయగానే వాడే పరుగెత్తుకుంటూ వచ్చాడు. నీకు చెప్పిందే నాకూ చెప్పాడు. నేనేం మాట్లాడినా వాడు వినిపించుకునే స్థితిలో లేడు. ఎలాగైనా సరే నిన్ను వాడి దగ్గరకు వచ్చేలా చేయమని మరీ మరీ చెప్పాడు'' అన్నాను నవ్వుతూ. ''నిన్ను వదిలి వాడు వుండలేడట!''

''సరే శశీ! ఆయనగారి మాటే వింటాను. ఒకే ఇంట్లో ఇద్దరం ఆయనకు భార్యలుగానే మెలుగుతాం. ఆయన ఒక రాత్రి దాని గదిలో మరో రాత్రి నా గదిలో పడుకుంటానంటున్నాడు గదా. బాగానే వుంటుంది. లైఫ్‌ని బాగా ఎంజాయ్ చేయవచ్చు. మరి ఆయనగారు దాని గదిలో గడిపేటప్పుడు..నేను నా గదిలో నాకిష్టమయిన వాడిని తీసుకు వచ్చి ఎంజాయ్ చేస్తాను. ఆయన ధ్యేయం గూడా మనం పుట్టినందుకు జీవితాల్ని ఎంజాయ్ చేయాలనే గదా..అందుకు ఆయనకు అంగీకారమేమో అడుగు. అప్పుడు నేనూ రెడీనే. ఆ యింట్లోనే వుంటాను!'' ఆ మాటలు చెబుతున్నప్పుడు రంజని కళ్ళు నిప్పుకణికల్లా ఎర్రగా

## వేదాంతం

**ఏకధాటిగా సినిమాల్లో కన్పించి కొంతకాలం పాటు కనుమరుగైతే ఎలా ఉంటుంది? ఇప్పుడు శిల్పాషెట్టి పరిస్థితి ఇలాగే ఉన్నట్టుంది. ఎందుకంటే ఆమె ఇప్పుడు ఏం చేస్తోందో ఎవరికీ తెలియక తెగ అవస్థపడుతున్నారు. 'అవును. నాగురించి అంతా ఇలాగే అనుకుంటారు. అయితే నాకు సినిమాలు లేకపోయినా స్టేజ్‌షోలున్నాయి' అంటోంది భామ. 'అలాంటప్పుడు ఫీలవ్వడం భావ్యంకాదు. జనం అలాగే అనుకుంటారు. మన పని మనం చేసుకుపోవడమే మనముందున్న కర్తవ్యం' అంటూ మరోవైపు వేదాంతం కూడా చెబుతోంది.**



మండిపోతున్నాయి. ఆమె శరీరం వేడి నీళ్ళల్లో పడ్డట్లుగా కుతకుతా వుడికిపోతున్నది. ''బాస్టర్డ్! చెప్పు తీసుకు కొట్టి నీ గదిలో నుంచి వెళ్ళగొట్టి వుండవల్సింది!'' రంజని ఆవేశంతో ఊగిపోతున్నది.

వణుకుతున్న ఆమె భుజం మీద చేయి వేసి దగ్గరకు తీసుకున్నాను. ''కూల్ డౌన్.. కూల్‌డౌన్'' అంటూ అనునయిస్తూ, ఎంత ఓదార్చినా ఏడుపును ఆపుకోలేకపోతున్నది రంజని. వెక్కి వెక్కి ఏడుస్తూనే వున్నది.

తరువాత పావుగంటకు గాని రంజని మామూలు మనిషి అవలేదు.

''నాకు ఎక్కడ లోపమున్నదో అర్థం కావటం లేదు. మేం రెండు మూడేళ్ళు కలిసి తిరిగాం. ఒకళ్ళనొకళ్ళం అర్థం చేసుకున్నాం. భవిష్యత్తుని గురించి ఎన్నో ఆలోచించుకున్నాం. అందమైన జీవితం కోసం పెద్దల్ని గూడా ఎదిరించాం. మరి అవన్నీ ఏమయినాయి.. అయినా ఎందుకు మా వివాహం విచ్ఛిన్నమవుతున్నది.. ఇలా ఒకళ్ళనొకళ్ళం తెలుసుకొని, మనస్ఫూర్తిగా ఇష్టపడి చేసుకున్న వివాహాలే పగిలి ముక్కలయిపోతే... ఏ పేపర్లలోనో చూసో, ఎవరి ద్వారానో వచ్చో.. ఓ పావుగంట చూసి, మహా అయితే ఓ అయిదు నిముషాలు పిల్లా పిల్లవాడూ మాట్లాడుకొని చేసుకున్న వివాహాల గతేమిటి?''

మనం ఈ వ్యవస్థను పతనావస్థలోకి తీసుకు వెళుతున్నామా... విలువలు నశించి, మానవ సంబంధాలు నశించి, జంతువుల్లా మారిపోతున్నామా?

ఏవో అర్థంకాని విషయం.. అర్థం చేసుకునే శక్తిని కోల్పోతున్న విషయం.

''నాకు రామకృష్ణలే దారి చూపిస్తారనే ధైర్యమున్నది!'' రంజని చాలా నిర్లిప్తంగా అన్నది నేను లేచి వస్తుంటే.

★ ★ ★

మరునాడు ఆఫీసుకు వెళ్ళిన అరగంటలోనే హైదరాబాద్‌లోని మా హెడ్డాఫీసు నుంచి మెసేజి.. నేను ఎట్టి పరిస్థితులలోనూ అందుబాటులో వున్న ఫ్లైట్‌లో వెంటనే వెళ్ళి ఎమ్డీ ముందు వాలాలి.. ఆపైన విదేశాలకు వెళ్ళవల్సిన ఆయనకు కావాల్సిన పేపర్లను తయారుచేసి ఇచ్చి అప్పుడు తిరిగి కలకత్తా వచ్చి ఇక్కడ పని పూర్తి చేయాలి అని! చేసేదేమున్నది- ఉద్యోగ నిర్వహణలో ఇవన్నీ తప్పని విషయాలే!

ఆ సాయంత్రం ఆరుగంటల నలభై అయిదు నిముషాలకు నేను కూర్చున్న విమానం ఆకాశంలో పరుగెత్తటం మొదలు పెట్టింది.

నేను కనీసం రంజనికి కూడా చెప్పలేకపోయాను. ఆఫీసుకు వచ్చిందగ్గరనుంచీ బిజీ.. ఒకటి రెండుసార్లు ఆమె ఆఫీసుకు ప్రయత్నించినా లైను దొరకని స్థితి.. రాజారాంకు ప్రత్యేకంగా చెప్పాల్సిన పని లేదనిపించింది. తిరిగి పదిహేను రోజులకుగాని నేను కలకత్తా రాలేకపోయాను.

వచ్చిన మరునాడు వీలు చూసుకొని తాలిగంజ్‌లో రంజని వున్న యింటికి వెళ్ళాను చీకటి పడింతరువాత. లోపల దీపాలు వెలుగుతున్నాయి. గ్రిల్లు తలుపునకు తాళం షరా మామూలే. కాలింగ్ బెల్ నొక్కాను.

ఎవరో ముసలాయన.. బట్టతల.. కళ్ళజోడు.. ధోవతి మీద లాల్చీలో వున్నాడు. ఆపైన భుజాల్ని కప్పేస్తూ గచ్చకాయ రంగు షాల్.. తలుపు తీసుకు వచ్చి గ్రిల్లు వెనకాల నిలబడి అడిగాడు.

''కాకే వాయ్‌చేస్?''

నాకు అర్థం కాలేదు ఆయనేమంటున్నది.

''ఆప్నే కే?'' లోపలనుంచి ఎవరో పెద్దగా అడుగుతున్నారు. ''కే ఏసేచెన్?''

''రంజనీ కో బులాయియే!'' వాళ్ళు ఏమంటున్నది అర్థం కాకపోయినా అడిగాను వాళ్ళు యింటి వాళ్ళయివుండవచ్చు అనుకుంటూ.

''రంజనీ?.. ఓ సౌత్ యిండియన్.. చలే గయేనా.. ఘర్ ఖాలీ కర్‌కే!''

''కిధర్?''


''పతానై!''

''కబ్?''

''చార్ దిన్ హువా!''

వెనక్కు తిరిగాను. ఆయన ఏదో అడుగుతున్నా సమాధానం చెప్పే అవసరం లేదన్నట్లుగా. క్రితంసారి వచ్చినప్పుడు చెప్పినట్లుగా వాళ్ళ కంపెనీ టౌన్‌షిప్‌నకు వెళ్ళిపోయివుంటుంది.

మరునాడు ఆఫీసుకు వెళుతూనే రంజని ఆఫీసుకు ఫోను చేశాను. రిసెప్షనిస్టుతో మాట్లాడాను. రంజని టౌన్‌షిప్‌లో వున్నదట. క్వార్టర్ నంబరు చెప్పింది. టెలిఫోన్ ఎక్స్‌టెన్షన్ శాంక్షన్ అయిందట గాని కనెక్షన్ ఇవ్వటానికి రెండు, మూడు రోజులు పట్టవచ్చునట. ఆ టౌన్‌షిప్ హౌరా ఇండస్ట్రియల్ ఏరియాలో వున్నది. నేను కారులో వెళ్ళినా గంట పట్టవచ్చు. ఆమెకు ఫోను కనెక్షన్ వచ్చిందాకా ఆగి వస్తున్నట్లుగా చెప్పి వెళ్ళటం మంచిదనిపించింది. ఇప్పుడు హడావుడిపడి నేను వెళ్ళినా ఆమె ఇంట్లో లేకపోయిందంటే సమయమూ, డబ్బూ కూడా వృధానే!




రెండు రోజుల తరువాత ఓ సాయంత్రం ఆఫీసు నుంచి గెస్ట్‌హౌస్‌కు వచ్చేటప్పటికి రాజారాం నాకోసం వాకిట్లో ఎదురుచూస్తూ కూర్చొని వున్నాడు.

నేను గుర్తుపట్టలేనంతగా మారిపోయాడు. మొఖం పీక్కుపోయి జిడ్డుకారుతున్నది. జుట్టంతా రేగి మొఖం మీద చిందరవందరగా పడుతున్నది. వంటిన గుడ్డలు మాసి నలిగి వున్నాయి. భోజనం చేసి గూడా ఎన్నాళ్ళయిందో నన్నంత నీరసంగా వున్నాడు. నన్ను చూస్తూనే ప్రాణం లేచివచ్చిన వాడిలా నా దగ్గరకు వచ్చాడు.

''ఎప్పుడొచ్చావ్?'' నా గది తలుపు తాళం తీస్తూ అడిగాను.

''గంటయింది!''

''ఏం అట్లావున్నావ్?''

వాడు మాట్లాడలేదు. నా వెనకాలే లోపలకు వచ్చాడు. వస్తూనే తలుపు వేసేసి నా మంచం మీద పడి ఏడ్వసాగాడు.

''ఏమైంది?'' రంజనికి ఏమైనా అయిందేమోనని భయమేసింది. వాడి పక్కనే కూర్చొని అనునయంగా వాడి భుజం మీద చేయివేసి అన్నాను.

''అంతా సర్వనాశనమయింది.. నేను మోసపోయాను!''

''రంజని చేతిలోనా?'' చికాగ్గా అడిగాను.

''కాదు సుమిత్ర! సుమిత్రకు ఇంతకుముందే పెళ్ళయిందట. అది, దాని మొగుడు కలిసి, నాటకమాడి నాచేత అప్పులు చేయించి మరీ ఆ ఇల్లు దాని పేర కొనిపించారు. నన్ను పిచ్చివాడిని చేసి ఇంట్లోకి కావాల్సినవన్నీ కొనుక్కున్నారు. సొమ్ములు చేయించుకున్నది. నా సంపాదనే గాకుండా కలకత్తాలో దొరికిన చోటనల్లా డబ్బు తెచ్చాను. ఈరోజున వాడొచ్చి నానా యాగీ చేసి తన పెళ్ళాన్ని నేనేదో లేపుకొచ్చినట్లుగా కొట్టి రోడ్డు మీదకు ఈడ్చేశాడు. అదీ వాడెనకాల జేరిపోయింది!''

నా గుండె తేలికయింది. వెధవ డబ్బు పోతేపోయింది. చేసిన పాపాలకు తన్నులు తింటేనే తిన్నాడు. ఇకనైనా బుద్ధిగా వుండి రంజనిని సుఖపెడతాడు.

వాడి వంకే రెప్పలార్పకుండా చూస్తూ వుండిపోయాను కొన్ని క్షణాల వరకూ.

వాడు తలెత్తలేదు. ''రంజని దగ్గరకు వెళ్ళాను కాళ్ళమీద పడేటందుకు. తాలిగంజ్‌లో లేదు. కంపెనీ క్వార్టర్స్‌కు వెళ్ళాను... నన్ను చూస్తూనే బయిటకు నెట్టించి, గేటుకు తాళం వేసి, తిడుతూ నా ముఖాన వీటిని కొట్టింది!'' వాడు ఏడుస్తూనే జేబులోనుంచి ఉండలా చుట్టివున్న కాగితాన్ని బయిటకు తీసి నాముందుంచాడు- చూడు అన్నట్లుగా...

అందులో నా సమక్షంలో ఒకనాడు వాడు ఆమె మెళ్ళో కట్టిన మంగళసూత్రాలు వున్నాయి. ☆